## వైభవంగా శ్రీసీతారామాంజనేయుల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం

కలికిరి, నవంబరు 17, ప్రభాతవార్త:



మండలంలోని మర్రికుంటపల్లె పంచాయతీ తనుకువారిపల్లె గ్రామంలో ఆదివారం శ్రీసీతారామాంజనేయుల స్వాముల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం వైభవంగా జరిగింది. తనుకువారిపల్లె గ్రామస్థులు దాతల సహకారంతో గ్రామంలో ఆలయాన్ని నిర్మించారు. ఆదివారం ఆలయంలో శ్రీసీతారామాంజనేయుల విగ్రహప్రతిష్ట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈనెల 15వ తేదీన శ్రీసీతారామాంజనేయ లక్ష్మణ స్వాముల వారి విగ్రహాలకు కుంభాభిషేకం, అఖండ దీపారాధన, వినాయక స్వామి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. 16న గణపతి హోమం, శ్రీ మహాలక్ష్మి హోమం, శ్రీ నారాయణస్వామి హోమం, శ్రీసీతారాముల వారి విశేష హోమ కార్యక్రమాలు నిర్వహించారు. ఆదివారం ఉదయం విగ్రహ ప్రాణప్రతిష్ట కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు హాజరై పూజలు నిర్వహించారు. శ్రీసీతారామంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి, విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి తనుకువారిపల్లె యువకులు కార్తీక్, మల్లికార్జున, గ్రామస్థుల సమన్వయంతో దాతల సహకారంతో ఆలయాన్ని నిర్మించుకొని విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక నాయకులు వాసనూరి చిన్నరెడ్డయ్య, శంకరయ్య, కొటాల చల్లయ్య, పలువురు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్నారు. భక్తులకు గ్రామస్థులు స్వామి వారి ప్రసాదాలు అందించారు. దీంతో కార్యక్రమం విజయవంతం అయ్యింది. అర్చకులు ప్రభాకర్, గంగాధర్ పాల్గొన్నారు.


# వైఎస్ఆర్-అన్నమయ్య



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త



సోమవారం 18 నవంబర్ 2024


## నేడు కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం)

- మండల, డివిజన్ స్థాయిలో పరిష్కారం దొరకని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే కార్యక్రమానికి రాగలరు
- జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

రాయచోటి, నవంబరు 17, ప్రభాతవార్త:



ప్రజల నుంచి వారి సమస్యలను స్వీకరించి వాటిని పరిష్కరించేందుకు ఈనెల 18న సోమవారం ఉదయం 10 గంటల నుంచి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటితో పాటు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో కూడా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు తమ అర్జీలను సంబంధిత గ్రామ, మండల, డివిజన్లలో అధికారులకు ఇవ్వాలని ఆయన సూచించారు. అక్కడ పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రావాలని తెలిపారు.

# గుర్తున్నాయా? హృదయ విదారక...జల విలయ దృశ్యాలు

- అన్నమయ్య ప్రాజెక్టు జలవిలయానికి మూడేళ్లు
- 'సీటు' పోయిందని కూటమి కూడ మడత పెడుతోందా?
- 660కోట్ల ప్రాజెక్టు పనులకు 42లక్షల నిధులేనా కేటాయింపు?
- నేడు మరళా వరద వచ్చినా ఆ గ్రామాలు గల్లంతే!!



2021 నవంబర్ 19న కొట్టుకుపోతున్న అన్నమయ్య ప్రాజెక్ట్ ఎర్త్ డ్యాం (ఫైల్‌ఫోటో)



ప్రస్తుతం అన్నమయ్య ప్రాజెక్టు పరిస్థితి ఇదే



పులపత్తూరులో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని రాకాసి వరదను చూస్తున్న దృశ్యం ఇదే(ఫైల్ ఫోటో)



నాటి జలవిలయానికి చెయ్యేరు నదిలో శివుడే సాక్షి

రాజంపేట అర్బన్, నవంబర్ 17, ప్రభాతవార్త:

2024 నవంబర్ 19 తెల్లవారుజామున 4:50 గంటలకు పచ్చని పైర్లతో మూడు కార్లు పంటలు పండి నదీ పరివాహక గ్రామాల్లో తెల్లవారితే కొక్కొరోకో పక్షుల కిలకిలరాగాల బదులు ప్రజల హాహాకారాలు. రాకాసి వరద సృష్టించిన జలవిలయం తెల్లవారే లోపే ఆ గ్రామాల్లో ప్రజల బతుకులు తెల్లవారాయి. వరద రాక్షసి మరణమృదంగం సృష్టించింది. 40మంది జలసమాధి అయ్యారు. వందల కుటుంబాల జీవితాన్ని వరద చిన్నాభిన్నం చేసింది. ఊరితో బంధాన్ని తెంచి వేసింది. వేలాది పశువులు వరద ఉధృతికి ప్రాణాలు కోల్పోయాయి. గ్రామాల స్వరూపాలే నామరూపాల్లేకుండా పోయాయి. ఉమ్మడి కడప జిల్లా రాజంపేట మండలం చెయ్యేరు నది వరద సృష్టించిన భీబత్సం నాటి కార్తీక పౌర్ణమి నాడే నది పరివాహక గ్రామాల్లో కాలరాత్రిగా మారింది. రెండేళ్ల పాటు గుడారాల బతుకులు అయ్యాయి. నేటికి 10శాతం పనులు కూడ వరద ప్రభావిత గ్రామాల్లో జరగలేదంటే ఆ గ్రామాల దుస్థితి ఎలా ఉంటుందో ఊహించవచ్చు. హృదయ విదారక పరిస్థితులను సృష్టించిన చెయ్యేరు జలవిలయానికి అప్పుడే మూడేళ్లు నిండి వచ్చాయి. పాలకుల నిర్లక్ష్యానికి నిలువెత్తు సాక్ష్యంగా అన్నమయ్య ప్రాజెక్టు కన్పిస్తోంది. ఇప్పుడు చెయ్యేరు నదికి వరద వచ్చిన పరివాహక గ్రామాలు కొట్టుకుపోవడం తప్ప ఎవరూ ఏమి చేయలేరు. ఇలాంటి దారుణ పరిస్థితులపై పాలక పక్షానికి ఎందుకింత నిర్లక్ష్యం. ప్రాజెక్టును పునర్నిర్మిస్తారా? ఆ ఉద్దేశం లేదా రాజంపేట అసెంబ్లీ సీటు పోయిందని అన్నమయ్య ప్రాజెక్టు మడత పెడతారా ఆ ఉద్దేశమే లేకపోతే 660 కోట్ల విలువైన పనులకు వారం రోజుల క్రితం రాష్ట్ర బడ్జెట్‌లో 42లక్షల నిధులు మాత్రమే కేటాయించడం ఏమిటి? ఒక ప్రాజెక్టు కొట్టుకుపోతే రెండున్నర సంవత్సరాల పాటు పట్టించుకొని జగన్ సర్కార్‌ను ఎన్నికల్లో దుమ్మెత్తి పోసిన ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌లు అధికారంలోకి వచ్చి 6నెలలు కావస్తున్న ఏమి చేశారని 22500ఎకరాలకు సాగు నీరు పొందే అన్నమయ్య ప్రాజెక్టు ఆయకట్టు రైతులు ముక్త కంఠంతో ప్రశ్నిస్తున్నారు. పాలకుల నిర్లక్ష్యాన్ని సజీవ సాక్షంగా నిలిచే అన్నమయ్య ప్రాజెక్టుపై 'వార్త' అందిస్తున్న ప్రత్యేక కథనమిది.

దేశంలోనే రెండు గ్యాలరీలు కలిగిన ఏకైక ప్రాజెక్టు అన్నమయ్య ప్రాజెక్టు. 1972లో ప్రారంభమైన ఈ ప్రాజెక్టు 1999లో పూర్తయింది. 2003లో 2019లో ప్రాజెక్టు గేట్లు కొట్టుకుపోగా 2021లో ఏకంగా ప్రాజెక్టు మట్టి కట్ట(ఎర్త్ డ్యాం) కొట్టుకుపోయింది. చెయ్యేరు నదికి సుమారు 5లక్షల క్యూసెక్కుల వరద నీరు పోటెత్తడంతో కేవలం 1.85 లక్షల క్యూసెక్కుల నీటి విడుదల సామర్థ్యం కలిగిన ఈ ఎర్త్ డ్యాం కొట్టుకుపోయింది. ఎర్త్ డ్యాం కొట్టుకుపోవగానే నీటి విడుదలలో జరిగిన నిర్లక్ష్యం కూడ ఒక కారణం అని నాడు ఆరోపణలు వినిపించాయి. బీజేపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు అన్నమయ్య ప్రాజెక్టు జలవిలయం 40 మంది జలసమాధిపై హైకోర్టులో రిట్ పిటిషన్ కూడ దాఖలు చేశారు. ఇవన్ని పక్కన పెడితే 2021 నవంబర్‌లో ఎర్త్ డ్యాం కొట్టుకుపోతే నాటి జగన్ సర్కార్ అంచనాలు సిద్ధం చేయడం పరిశోధనల పేరుతో అధ్యయనం పేరుతో గత ఏడాది మార్చి వరకు ప్రేక్షక పాత్ర పోషించింది. గత ఏడాది మార్చిలో ప్రాజెక్టు పునర్నిర్మాణానికి 787కోట్ల అంచనా వ్యయంతో టెండర్లు పిలిచారు. అప్పటికే 4.25 కోట్లతో ప్రాజెక్టు అధ్యయనానికి సమగ్ర నివేదికలు సిద్ధం చేసేందుకు డిపీఆర్‌ను కూడ పిలిచారు. ప్రాజెక్టుకు జరిగిన విపత్తులను దృష్టిలో ఉంచుకొని వరద ప్రవహాన్ని అంచనా వేసి మట్టి కట్ట బదులు కాంక్రీట్ డ్యాం నిర్మించాలని నిర్ణయం తీసుకొని టెండర్లు పిలిచారు. 3.94శాతం ఎక్సెస్‌తో 660.23కోట్ల వ్యయంతో హైదరాబాద్‌కు చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్స్ పనులు టెండర్లలో కైవసం చేసుకుంది. మార్చి 27న పనులు ప్రారంభించేందుకు అగ్రిమెంట్ కూడ చేసుకుంది. జూన్ 13న సంస్థ ఇన్వెస్టిగేషన్ పనులను ప్రారంభించింది. మార్చి 29న అన్నమయ్య ప్రాజెక్టును పునర్మించేందుకు ప్రభుత్వం నియమించిన నిపుణుల కమిటీ పరిశీలించింది. చీఫ్ డిజైన్ ఆఫీసర్ కేదారేశ్వర్ రెడ్డి, హైడ్రాలజీ సీఈ టివీఎస్ఎఆర్ కుమార్, సీడీఓ సీఈ ఏ.శ్రీనివాస్, జేఎన్‌టీయూ నిపుణుడు ఎం.మధుసూధన్ రావు, తిరుపతి ఐఐటీ ప్రొఫెసర్ డాక్టర్ రోషన్ శ్రీ వాత్సవ్, విశ్రాంత సీఈలు ఎంఎల్ నరసింహం, రౌతు సత్యనారాయణ, గేట్ల విభాగం మెకానికల్ నిపుణులు ఏ.సత్యనారాయణ తదితరులు ప్రాజెక్టును పరిశీలించారు. రెండు రోజుల పాటు కడపలోనే మకాం వేసి ప్రాజెక్టు పునిర్నిర్మాణానికి సంబంధించిన డిజైన్‌లను పరిశీలించారు. అనంతరం సుధీర్ఘ అధ్యయనాల తర్వాత ప్రస్తుతం ప్రాజెక్టు ఎడమ వైపున ఉన్న 5గేట్లతో పాటు కుడివైపున 21గేట్లు ఏర్పాటుచేసి కాంక్రీట్ కం బ్యారేజ్‌గా నిర్మించేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు గత జూన్ 27న ప్రాజెక్టు నుంచి 8.22లక్షల వరద నీరు వచ్చిన ఇబ్బంది లేకుండా చేసిన డిజైన్‌ను జలవనరుల శాఖ హైడ్రాలజీ చీఫ్ ఇంజనీర్ టివి రత్నకుమార్ ఖరారు చేశారు. ఇంతలోపు ఎన్నికలు రావడంతో ప్రాజెక్టు పనులు ఆటకెక్కాయి. మరళా చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రాజెక్టు పునర్నిర్మాణ ఆకృతుల ఖరారు క్లైమాక్స్‌కు చేరింది. వివిధ పరిశీలనల తర్వాత కాంక్రీట్ డ్యాంతో పాటు ప్రత్యామ్నాయంగా మరో ఆకృతి రాక్‌ఫిల్ డ్యాం కూడ నిర్మించాలని సిద్ధం చేశారు. కాంక్రీట్ డ్యాం అయితే 21గేట్లు, రాక్‌ఫిల్ డ్యాం అయితే ప్రాజెక్టు కుడివైపున మరో స్పిల్ వే నిర్మించి 9గేట్లు నిర్మించాలని రెండు డిజైన్లను ప్రభుత్వానికి పంపారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు ఎలాంటి సమాచారం జిల్లా అధికారులకు లేదు. ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవికిరణ్ పూణెలోని ప్రాజెక్టుల అధ్యయన కేంద్రానికి వెళ్లి ఆకృతుల రిమార్క్‌లను కూడ వివరించారు. ఇవన్నీ ఒక ఎత్తు అయితే అనంతరం జరిగిన పరిణామాల నేపథ్యంలో ఈ ఏడాది జూలైలో ప్రాజెక్టు పనులు ప్రారంభించేందుకు నిపుణుల కమిటీని ఏర్పాటుచేయాలని జిల్లా జలవనరుల శాఖ అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. ఇప్పటికే పలు మార్లు ప్రాజెక్టును నిపుణుల కమిటీ పరిశీలించి ప్రాజెక్టు పునర్మిర్మాణానికి పలు సిఫార్సులు చేసింది. 2020 నుంచి నిపుణుల కమిటీలు చేసిన అధ్యయన నివేదికలు ఏమయ్యాయి. మరళా నిపుణుల కమిటీని ఎందుకు వేస్తున్నారు. కాలయాపన చేసేందుకా లేక ఎందుకా అనేది జలవనరుల శాఖ అధికారులకే తెలియాల్సి ఉంది. దీనికి తోడు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా పనులు చేజిక్కించుకొని టెండర్లు పొందిన గుత్తేదారులు పనులు చేపట్టకుండా ఉండటంపై దృష్టి సారించింది. 25శాతం లోపు కూడ పనులు జరగని ప్రాజెక్టు టెండర్లన్ని రద్దు చేయాలని జీఓ జారి చేసింది.

ప్రభుత్వ ఆదేశాల మేరకు జలవనరుల శాఖ అధికారులు ప్రాజెక్టు పనులు 10శాతం కూడ జరగలేదని ప్రభుత్వానికి నివేదిక పంపారు. ప్రభుత్వం నుంచి పాత టెండర్లను రద్దు చేశారా లేదా అన్నది ఇంకా స్పష్టత లేదు. ఈ నేపథ్యంలోనే నవంబర్ 12న రాష్ట్ర బడ్జెట్‌లో అన్నమయ్య ప్రాజెక్టుకు కేవలం 42లక్షల రూపాయల నిధులు మాత్రమే కేటాయించడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వ విధాన నిర్ణయం ప్రకారం 25 శాతం లోపు పనులు జరగలేదు కాబట్టి పాత టెండర్లు రద్దు చేస్తే కొత్తగా మరళా టెండర్లు పిలచాల్సి ఉంటుంది.

అదే జరిగితే కొత్త ఎస్ఎస్ఆర్ రేట్ల ప్రకారం మరళా ప్రాజెక్టు అంచనా వ్యయం కనీసం 60నుంచి వంద కోట్లు పెరిగే అవకాశాలు లేకపోలేదు. పాత గుత్తేదారు పాత అగ్రిమెంట్ ప్రకారం పనులు చేపట్టేందుకు ముందుకు వస్తే ప్రభుత్వం అనుమతించే అవకాశాలు కూడ లేకపోలేదు. ఏది ఏమైనా కూటమిప్రభుత్వం అన్నమయ్య ప్రాజెక్టు పునిర్నిర్మాణంపై విధాన నిర్ణయం ప్రకటిస్తే కానీ రాజంపేట నియోజికవర్గానికి వరద ప్రసాదిని అయినా అన్నమయ్య ప్రాజెక్టు రైతాంగానికి ఊరట లభించదు.

## అయ్యప్పస్వామి ఆలయంలో ప్రారంభమైన అన్నప్రసాదం

:41 రోజులు నిర్విరామంగా కొనసాగింపు :ప్రతి బుధవారం ప్రత్యేక పడిపూజ :ప్రతి రోజు 300 మందికి పైగా స్వాములకు అన్నప్రసాదం





బద్వేలు, నవంబర్17 (ప్రభాతవార్త):

పట్టణంలోని నెల్లూరు రోడ్డులో వెలసిన అయ్యప్ప స్వామి ఆలయంలో అయ్యప్ప మాలధారులకు ఆదివారం నుంచి అన్నదాన కార్యక్రమం మొదలు పెట్టారు. కార్తీక మాసం ప్రారంభమయ్యాక అయ్యప్ప భక్తులు వేల సంఖ్యలో మాల ధరించడం జరుగుతుంది. కేరళలలోని ప్రధాన అయ్యప్పస్వామి ఆలయం తెరుచుకున్న రోజు నుంచి బద్వేలు అయ్యప్పభక్తులకు అన్న ప్రసాద కార్యక్రమం ప్రారంభించి 41 రోజుఈ కార్య క్రమం కొనసాగిస్తారు. గరు స్వామి రాగిమాను ప్రతాప్‌కుమార్ ఆధ్వర్యంలో అన్నదాన ప్రసాదాన్ని ప్రారంభించారు. ఆలయ పున:ప్రారంభం జరగనున్న నేపథ్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా ఉండేలా అన్నదాన ప్రసాదం నిర్వహిస్తున్నారు. ప్రతి రోజూ 300 మందికి పైగా ఈ అన్నదాన ప్రసాదం నిర్వహించడం జరుగుతుందని గురుస్వామి రాగిమాను ప్రతాప్‌కుమార్ తెలిపారు. ప్రారంభమైన కొత్తలో కొద్ది మంది భక్తులు రావడం జరుగుతుందని రోజులు గడిచే కొద్ది 500 మందికి తగ్గకుండా అయ్యప్ప భక్తులు ఇక్కడ బిక్ష చేయడం జరుగుతుందన్నారు. ఆలయం నిర్మాణం జరుగుతున్న నేపథ్యంలో పక్కనే రేకుల షెడ్లలో అయ్యప్ప భక్తులకు భిక్ష చేయడం జరుగుతుందని ప్రతి రోజూ ఒక దాత ముందుకు వచ్చి ఈ ప్రసాదాలు వితరణ చేయడం జరుగుతుందన్నారు. ప్రతిరోజూ మధ్యాహ్న సమయంలో అన్నదాన కార్యక్రమం ఉండగా బుధవారం రోజు మధ్యాహ్నంతో పాటు రాత్రి పడిపూజ కార్యక్రమం అంగరంగ వైభవంగా పూర్తయిన అనంతరం రాత్రి సమయంలో కూడా అయ్యప్ప భక్తులకు బిక్ష ఉంటుందన్నారు. వందల సంఖ్యలో భక్తులు హాజరై పడిపూజలో భక్తి , శ్రద్ధలతో పాల్గొని అయ్యప్పను మనసారా తలుచుకుంటూ పూజ చేయడం జరుగుతుందన్నారు. రేపు సంవత్సరం ఆలయం నిర్మాణం పూర్తి అవుతుందని అపుడు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా పూర్తి స్థాయిలో సేవలందించి ఇబ్బంది కలుగకుండా చూడడం జరుగుతుందన్నారు. ప్రస్తుతానికి అయ్యప్ప భక్తులకు ఆలయ నిర్మాణం పక్కనే ఉన్న రేకుల షెడ్డులో నిర్వహించడం జరుగుతుందని గురుస్వామి రాగిమాను ప్రతాప్ కుమార్ తెలిపారు.

## చెన్నకేశంపల్లిలో తాగునీటి సమస్య పరిష్కరిస్తాం





బద్వేలు అర్బన్, నవంబర్17 (ప్రభాతవార్త):

బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోనిచెముడూరు, చెన్నకేశంపల్లెలలో గత రెండు రోజులుగా నీటి సమస్య ఉండడంతో అక్కడి హరిజనవాడలో ఆదివారం మున్సిపల్ కమిషనర్ వాకమిళ్ల నరసింహారెడ్డి అక్కడ పర్యవేక్షించి చెముడూరులో రిపేరులో ఉన్న బోరును తక్షణమే రిపేరు చేయాలని సిబ్బందికి సూచించారు. అలాగే ఆయా గ్రామాలకు తాగునీటి సరఫరా కొరకు పైపులైన్ పనులు జరుగుతున్నందుగా అక్కడి పైపులైన్‌కు రంధ్రం పడడంతో ఈ సమస్య ఏర్పడిందని రెండు రోజులలో పనులు పూర్తి అయ్యి గ్రామాలకు తాగునీరు అందిస్తామని తెలిపారు. అలాగే ప్రగతి నగర్‌లో నీటి దుబారాను గుర్తించి సిబ్బందికి మందలించారు. సిబ్బంది విధులలో అలసత్వం వహించడం తగదని, అందుకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే అక్రమ కుళాయి దారులు ఈ నెలాఖరుకు రెగ్యులర్ చేయించుకోవాలని దీంతోపాటు పన్ను బకాయిదారులందరూ అన్ని రకాల పన్నులు సకాలంలో చెల్లించి పురపాలక అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ఈకార్యక్రమంలో కమిషనర్‌తో పాటు మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ మహేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## పేద వయో వద్దులకు దుప్పట్లు పంపిణీ



పీలేరు, నవంబరు 17 ప్రభాతవార్తః

స్థానిక ఆర్టీసీ బస్టాండు ప్రాంగణంలో ఆదివారం వేకువజామున చలికి నిద్రపోతున్న పేదల వద్దులకు 15 మందికి దుప్పట్లు పంపిణీ చేసినట్లు మానవతా సంస్థ ఛైర్మన్ వంగిమల్ల రామచంద్ర అధ్యక్షులు శెట్టి సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మానవత సంస్థ యొక్క ఉద్దేశం నిరుపేద అనాధలను వయో వద్దులను ఆదుకోవడమే తమ సంస్థ యొక్క లక్ష్యమని తెలిపారు. ఈకార్యక్రమంలో సంస్థ సభ్యులు పోతం శెట్టి రమేష్, రహత్‌బాసా, సుధాకర్‌బాబు, అక్రంబాష తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు

కేవి.పల్లె, నవంబరు 17 ప్రభాతవార్తః

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు కేవి.పల్లె మండలంలో జరిగాయి. అండర్-17 బాలుర విభాగంలో మొదటిస్తానం అనంతపురం, రెండవ స్థానం అన్నమయ్య జిల్లాలు, అండర్-21 బాలుర విభాగంలో మొదటి స్తానం అన్నమయ్య, రెండవ స్తానం చిత్తూరు, అండర్-17 బాలికల విభాగంలో ప్రథమస్తానం అనంతపురం, రెండవస్థానం చిత్తూరు, అండర్ -21 బాలికల విభాగంలో మొదటి స్థానం అనంతపురం, రెండవస్తానం చిత్తూరు జిల్లాల అభ్యర్థులు గెలుపొందారు. వారికి ఈసందర్భంగా బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో వాలీబాల్ అసోసియేషన్ అద్యక్షులు సురేష్, కార్యదర్శి మురళి, నిర్వాహకులు, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ వికేంద్రీకరణ

కడప, నవంబర్ 17 :ప్రభాతవార్తః

ప్రజల అవసరాలను దగ్గరగా పరిష్కరించేందుకు, ప్రభుత్వం మరింత సమీపంగా తీసుకువచ్చే లక్ష్యంతో ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థను మండల మరియు మున్సిపల్ స్థాయిలకు వికేంద్రీకరించడం జరిగింది. ఇప్పుడు, పౌరులు తమ సమస్యలను తమకు దగ్గర్లోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాల్లో సులభంగా సమర్పించుకోవచ్చు. ఈ చర్య ద్వారా ప్రజల సమస్యలకు త్వరిత పరిష్కారం అందించి, వారి అవసరాలకు సమయానుగుణంగా స్పందించవచ్చు.ప్రతి సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమంలో సేకరించిన సమస్యల పరిష్కారంపై ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుంటూ, జిల్లా కలెక్టర్ స్వయంగా పర్యవేక్షణ చేస్తారు. ఈ వికేంద్రీకరణ కార్యక్రమం ప్రభుత్వ సమగ్రతను, ప్రజలకు అందుబాటును, మరియు బాధ్యతాయుతమైన పరిపాలనను మరింత బలపరుస్తుంది. అదనపు సమాచారం కోసం, కడప జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని సంప్రదించండి.

### మొదలైన బోగస్ సర్టిఫికెట్ల

# ఏరివేతపై ఆరా

- సీఎం కార్యాలయంలో పెంచిన బోగస్ సర్టిఫికెట్ల స్పీడ్
- హర్షం వ్యక్తం చేస్తున్న బాధితులు

రాయచోటి, నవంబరు 17, ప్రభాతవార్త:



రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖలోని బోగస్ సర్టిఫికెట్లను నిషేధించి ఏరివేయాలని గతంలో డిప్యూటీ సీఎం కె.పవన్ కల్యాణ్ ద్వారా సీఎం నారా చంద్రబాబునాయుడుకు చేసిన ఫిర్యాదుపై సీఎం కార్యాలయంలోని ప్రజా సమస్యల పరిష్కార వేదికలో బోగస్ సర్టిఫికెట్ల ఏరివేత స్పీడు పెంచినట్లు తెలిసింది. ఆడిటింగ్ విభాగం అధికారిణి శనివారం సాయంత్రం 6.19 నిమిషాలకు ఏపీడీఎస్సీ కాంట్రాక్టు పారామెడికల్ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర కన్వీనరు ఎర్రపురెడ్డి విశ్వనాథరెడ్డికి ఫోన్ చేసి ఆరా తీసినట్లు తెలిసింది. వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ, డైరెక్టర్ వారి కార్యాలయం నుంచి లేఖ అందిందా లేదా అని కూడా ప్రశ్నించారని తెలిపారు. బోగస్ సర్టిఫికెట్ల ఏరివేతకు సంబంధించి ఉన్నతాధికారులు నిర్ణయం తీసుకోవాల్సిన అంశంగా పేర్కనట్లు తెలిపారు. జీవో నెంబరు 114 తేదీ 2023 అక్టోబరు 21 ప్రకారం జూన్ 2, 2014 ముందు ఉన్న అర్హులైన కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని నిర్ధిష్టమైన మార్గదర్శకాలు జారీ చేసిన, ప్రభుత్వ సంస్థలందు శిక్షణ పొందిన జెన్యూన్ సర్టిఫికెట్లు వారిని మెరిట్, డిమెరిట్ కేసు పెండింగ్‌లో ఉందని అధికారులు పక్కన పెట్టి అన్యాయం చేశారని వివరించారు. రాష్ట్ర విద్యా చట్టం 1982లకు అనుగుణంగా అనుమతులున్న, జీవో ఎంఎస్ నెంబరు 39, 1988 ప్రకారం కోర్సు శిక్షణ నియమ నిబంధనలు అనుసరించకుండా వచ్చిన వారంతా బోగస్ సర్టిఫికట్ల వారేనని తెలిపారు. ఏపీ పారా మెడికల్ బోర్డు, రాష్ట్ర విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిపార్ట్‌మెంట్ ఇచ్చిన అఫిషియల్ రిపోర్టు సిఫార్సులు అమలు చేయలేదని ఆయన వివరించారు. సీఎం ఆద్వర్యంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

### పలు ప్రాంతాల్లో

## దోమల నివారణకు ఫాగింగ్

పీలేరు, నవంబరు 17 ప్రభాతవార్తః

ప్రజారోగ్యాన్ని దష్టిలో ఉంచుకుని దోమలబెడద నివారణలో భాగంగా కోటపల్లె రోడ్డు, గరుడాద్రినగర్, కొత్తపల్లెరోడ్డు, బలిజవీధి, కట్టుకాలువ వీధి, రత్నంస్కూల్, బందావన్ కాలనీ వీధులలో రెండు మిషన్లు ద్వారా గ్రామ పంచాయతీ సిబ్బంది ఫాగింగ్ నిర్వహించారని పంచాయతీ కార్యదర్శి గురుమోమన్ తెలిపారు.



## 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

**యర్రగుంట్ల నవంబర్ 17 ప్రభాతవార్త**



గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా యర్రగుంట్ల శాఖ గ్రంథాలయంలో ఆదివారం పిల్లలకు దేశ నాయకుల గురించి తెలిపి, వారి యొక్క క్రమశిక్షణ, వారి యొక్క అకంటిత దీక్ష పట్టుదల గురించి విద్యార్థులకు తెలిపి, పిల్లలందరూ వారిని ఆదర్శంగా తీసుకోవాలని, నాయకుల అడుగుజాడల్లో ప్రయాణించాలని, దేశ అభివృద్ధికి పాటుపడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ రికార్డ్ అసిస్టెంట్ ఉమాదేవి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## తృతీయ ప్రకృతి అనే పుస్తకావిష్కరణ



**ప్రొద్దుటూరు అర్బన్, నవంబర్ 17, ప్రభాతవార్త :**

ప్రొద్దుటూరు వాసి, రచయిత డాక్టర్ ఎం ప్రభాకర్ రచించిన తృతీయ ప్రకృతి అనే పుస్తకాన్ని ఆదివారం హైదరాబాద్ లోని 24/7 న్యూస్ టివి కార్యాలయంలో ఆవిష్కరించారు. ట్రాన్స్ జెండర్ల జీవితాల గురించి రాసిన ఈ పుస్తకాన్ని సుప్రసిద్ధ ట్రాన్స్ జెండర్లు మాధురి, మిస్ యూనివర్స్ ట్రాన్స్ జెండర్ గా ఎన్నికైన హర్షిని ఆవిష్కరించడం విశేషం. ట్రాన్స్ జెండర్ల కోసం రాసిన పుస్తకాన్ని ట్రాన్స్ జెండర్లే ఆవిష్కరించడం సరికొత్త చరిత్ర. ఈ పుస్తకంలో సమాజంలో ట్రాన్స్ జెండర్లు ఎదుర్కొంటున్న వివక్షతను, వారి జీవిత విధానాన్ని, వారి ఆధ్యాత్మిక జీవిన విధానాన్ని, మరణం మొదలైన అంశాల్ని చాలా అద్భుతంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఛానెల్ చైర్మన్ కేవీ రాజేశ్వర రావు, సీనియర్ జర్నలిస్ట్ బీఎస్, రచయిత డాక్టర్ ఎం ప్రభాకర్ పాలుపంచుకున్నారు. ట్రాన్స్‌జెండర్లు అంటే హిజ్రాలుగా పిలవబడే వారు శివుడి ప్రతిరూపాలంటారు. వారి ప్రస్తావన పురాణాలు, ఇతిహాసాల్లో కూడా ఉంది. అర్ధనారీశ్వరుడు, మోహినీ అవతారం, బృహన్నల, శిఖండి ఇలా వీరి ప్రస్తావన. వీరి జీవన యానం గురించి అద్భుతమైన వివరణాలు దొరుకుతాయి. అయితే వీరి గొప్పతనం గురించి తెలియక సమాజం వీరిని చిన్నచూపు చూస్తారు. ఈ నేపథ్యంలో వారి ఖ్యాతిని వారి గొప్పతనాన్ని వివరిస్తూ సుప్రసిద్ధ రచయిత డాక్టర్ ఎం ప్రభాకర్ ఖితృతీయ ప్రకృతిఖి పుస్తకాన్ని రచించడం విశేషం.

## 19 నుంచి మొబైల్ ఆధార్ కేంద్రాలు

**కమలాపురం, నవంబరు 17, ప్రభాతవార్త:**



కమలాపురం నగర పంచాయతీ పరిధిలోని 3, 4వ వార్డు సచివాలయాల్లో ఈనెల 19 నుంచి 22 వరకు ఆధార్ మొబైల్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీడీవో జ్యోతి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే 26 నుంచి 29వ తేదీ వరకకు కోగటం, చిన్నచెప్పలి గ్రామాల్లో ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేస్తామని ఎంపీడీవో తెలిపారు. ఈ కేంద్రాల్లో 0-5 సంవత్సరాల పిల్లలకు ఆధార్ అప్‌డేట్ చేయడంతో పాటు ఆధార్ కార్డులో చిరునామా, ఫొటో మార్పు, ఆధార్‌కు ఫోన్ నెంబర్ లింక్ వేలిముద్రలు అప్‌డేట్ చేయుట తదితర సేవలు అందిస్తామని ఆమె అందులో పేర్కొన్నారు. విద్యార్తులతో పాటు అన్ని వయసుల వారు ఈ ఆధార్ మొబైల్ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె పేర్కొన్నారు.

## ప్రభుత్వాలు మారుతున్నా మారని మైలవరం దుస్థితి



**జమ్మలమడుగు, నవంబరు 17, ప్రభాతవార్త:**

గత కొన్నేళ్లుగా పాలకులు మారుతున్నా, ప్రభుత్వాలు మారుతున్నా మైలవరం జలాశయ దుస్థితిలో ఎటువంటి మార్పు జరగడం లేదని డీవైఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ తెలిపారు. ఆదివారం డీవైఎఫ్‌ఐ బృందం మైలవరం జలాశయం ఆనకట్టను పరిశీలించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ మైలవరం జలాశయం చూడడానికి సుదూర ప్రాంతాల నుంచి పర్యాటకులు, స్కూలు విద్యార్థులు వస్తున్నారన్నారు. పక్కనే పర్యాటక ప్రాంతం అయిన గండికోటను చూడడానికి వచ్చి ఇటు మైలవరం జలాశయంను కూడా సందర్శిస్తున్నారు. కానీ వచ్చిన పర్యాటకులకు, సందర్శకులకు మైలవరం జలాశయం పైన ఉన్న పరిస్థితి చూసి పలు రకాలుగా వాపోతున్నారు. కనీసం జలాశయంపైన ఆనకట్టకు రక్షణ గోడ కూలిపోయి ప్రమాదకరంగా ఉందన్నారు. ఏదైనా అనుకోని ప్రమాదం జరిగితే బాధ్యులు ఎవరని ఆయన ప్రశ్నిస్తున్నారు. అధికారులు రూ.88 కోట్లకు ప్రతిపాదనలు మరమ్మతులకు పంపినా ఇప్పటి వరకు అనేక రకాల కారణాలతో గతంలో ప్రతిపాదనలు వెనక్కి పంపారని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వమైనా స్పందించి మైలవరం జలాశయం ఆనకట్ట, రోడ్లు, గేట్లు, రక్షణ గోడ ఇతర మరమ్మతులకు నిధులు కేటాయించి అభివృద్ధికి చర్యలు చేపట్టాలని కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ప్రసాద్, నాయకులు సాయి, మహేష్, సురేంద్ర, రాఘవ, నరసింహ, అంజి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సోదరుడి మృతికి సంతాపం



**జమ్మలమడుగు, నవంబరు 17, ప్రభాతవార్త:**

జమ్మలమడుగు తెదేపా కార్యాలయంలో సీఎం నారా చంద్రబాబునాయుడు సోదరుడు నారా రామ్మూర్తినాయుడు మృతి చెందడంతో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి జమ్మలమడుగు నియోజకవర్గం తెదేపా ఇన్‌ఛార్జి భూపేష్ సుబ్బరామిరెడ్డి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ వికేంద్రీకరణ

**జమ్మలమడుగు, నవంబరు 17, ప్రభాతవార్త:**

ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్)ను ఈ సోమవారం నుంచి మండల, మున్సిపల్ స్థాయిలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## ఏపీ వైసీ జోనల్ ఇన్చార్జిగా మూర తోటి విజయ్ కుమార్

**కడప కార్పొరేషన్న, నవంబరు 17, ప్రభాతవార్త:**



యూత్ కాంగ్రెస్ జోనల్ ఇన్చార్జిగా మూర తోటి విజయ్ కుమార్‌ను నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నన్ను నియమించిన ఐవైసీ ప్రెసిడెంట్, నేషనల్ ఇన్చార్జి ఉదయ్ భాను చిబ్, కృష్ణ అల్లవారు, ఐవైసీ సెక్రెటరీ మమత నాగిరెడ్డి, ఏపీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లక్కరాజు రామారావులాక్తయూ జ్ఞతలు తెలిపారు. అలాగే పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిలమ్మ, జిల్లా అధ్యక్షురాలు విజయ జ్యోతి, పిసిసి ముఖ్య అధికార ప్రతినిధి తులసి రెడ్డికి, కాంగ్రెస్ పార్టీ నాయకులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మూర తోటి విజయ్ కుమార్‌ను విజయజ్యోతి శాలువా కప్పి ఘనంగా సన్మానించి అభినందించారు.

## 43వ ఉచిత వైద్య శిబిరం

**ప్రొద్దుటూరు అర్బన్, నవంబర్ 17 ప్రభాతవార్త :**



ప్రతి నెల మూడవ ఆదివారం నాడు ప్రొద్దుటూరు పట్టణంలో ఉన్న లక్ష్య కార్డియాక్ మరియు కంటి ఆసుపత్రి నందు పేద ప్రజల కోసం ఉచిత కంటి మరియు గుండె జబ్బుల వైద్య శిబిరం నిర్వహిస్తామని డాక్టర్ పాతకోట శ్రీనాథ్ రెడ్డి,డాక్టర్ హరిత తెలిపారు. ఆదివారం 43 వ ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఇందులో భాగంగా డాక్టర్ పాతకోట శ్రీనాథ్ రెడ్డి 45మంది రోగులను ఉచితంగా పరీక్షించి వీరిలో 21మందికి ఉచితంగా ఇసిజి మరియు 9మందికి ఉచితంగా గుండె స్కానింగ్ చేసి రోగులకు తగు చికిత్స, సూచనలు ఇచ్చారు. డాక్టర్ హరిత 32 మంది రోగులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి, వారికి తగు చికిత, సూచనలు అందించారు.

## బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం

**- సూపిర్ సిక్స్ పథకాలను గాలికొదిలేశారు**

**రాయచోటి, నవంబరు 17, ప్రభాతవార్త:**



బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టగానే సూపర్-6 పథకాలు గాలికొదిలేశారని అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజుల భాస్కర్ అన్నారు. ఆదివారం ఆయన రాయచోటి పట్టణం లోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ అధికారంలోకి రాకముందు ప్రజలను మభ్యపెట్టి ఎన్నో రకాల హామీలను ఇచ్చిన సీఎం చంద్రబాబు అధికారంలోకి రాగానే హామీలను మరిచారన్నారు. 16వేలకు పైగా ఉద్యోగాలతో మెగా డీఎస్సీ అని చెప్పి వాయిదా వేస్తున్నారన్నారని ఆరోపించారు. ప్రతిపక్ష వైకాపా, కూటమి ప్రభుత్వం దొందూ దొందేనని ఎద్దేవా చేశారు. ఎన్నికల సమయంలో సూపర్-6 హామీలను ఇచ్చిన కూటమి ప్రభుత్వం అందులో పూర్తిగా విఫలం చెందిందన్నారు. అన్నదాత సుఖీభవ పథకం అమలు చేయాలంటే రూ.10,717 కోట్లు అవసరం ఉండగా రూ.4,500 కోట్లు మాత్రమే కేటాయించడం వెనక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు 50 ఏళ్లకే పింఛను పథకానికి బడ్జెట్‌లో కేటాయింపులు చేయలేదన్నారు. రైతులకు పెట్టుబడి సాయం కింద రూ.20వేలు ఇస్తానని చెప్పి ఇంత వరకు రైతులకు పెట్టుబడి సాయం ఇవ్వకపోవడం రైతులను మోసం చేయడమేనన్నారు. ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన పథకాలను వెంటనే అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## గ్రంధాలయ ఉద్యమ నాయకుల గురించి స్మరించుకున్న పాఠకులు



**మైదుకూరు, నవంబర్ 17, ప్రభాతవార్త:**

మైదుకూరు పట్టణ శాఖా గ్రంథాలయం లో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా గ్రంథాలయ ఉద్యమ నాయకుల గురించి పాఠకులు స్మరించుకోవడం జరిగింది.అంతేకాకుండా 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా పాఠకులకు పుస్తకాలపై అవగాహన కల్పిస్తున్న గ్రంథాలయ అధికారి శ్రీనివాసరావు.ఈ కార్యక్రమానికి పాఠకులు, పెద్దలు, యువత పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మాధవి రెడ్డికి ఘన సన్మానం

**కడప కార్పొరేషన్ నవంబర్ 17 ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రభుత్వ విప్‌గా నియమితులైన కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు జిల్లా అధ్యక్షులు రెడ్డప్ప గారి శ్రీనివాసులు రెడ్డి లను సాయి యువజన సేవా సంఘం చైర్మన్ మలిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు శేఖర్, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## నాటి గ్రంథాలయ ఉద్యమనేతల కృషి నేటి గ్రంథాలయాలు



**ప్రొద్దుటూరు నవంబరు 17 ప్రభాతవార్త**

ఆనాటి గ్రంథాలయ ఉద్యమ నేతలైన అయ్యంకి వెంకటరమణయ్య, గాడిచర్ల హరిసర్వోత్తమరావు రంగనాథన్ పాతూరు నాగభూషణం వంటి వారి కృషి పలితమే నేటిగ్రంథాలయాలు అని జిల్లా రచయితల సంఘం కార్యదర్శి జింకా సుబ్రమణ్యం పేర్కొన్నాడు. 5వ జాతీయ గ్రంథాల వారోత్సవాలసందర్భంగా రామేశ్వరం బాలబాలికల గ్రంథాలయంలో గ్రంథాలయ పితామహులు అయ్యంకి వెంకటరమణయ్య, గాడిచర్ల హరి సర్వోత్తమరావు చిత్రపటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళి ఘటించారు. ఈ సందర్భంగా జింకాసుబ్రమణ్యం మాట్లాడుతూ అయ్యంకి, గాడిచర్ల వారు దేశమంతా గ్రంథాలయాల స్థాపన చేసి గ్రంథాలయ సర్వస్యం పత్రిక నడపడమే కాకుండా గ్రంథాలయ శిక్షణా తరగతులను ఏర్పాటు చేశారని, వయోజన విద్యకు పాటు పద్దారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ హైద్మాస్టర్ రాజశేఖర్ రాజు, రిటైర్డ్ వైమానికదళ ఇంజనీరు, వెంకటకొండయ్య, గ్రంథాలయ రికార్డు అసిస్టెంట్ ఇమాంసాహెబ్ రవిబాబు, శ్రీనివాసుల రెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు

## నేటి నుండి ఘనంగా విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు

**వీరబల్లి, నవంబర్ 17, ప్రభాతవార్త :**

మండలంలోని పెద్దివీడు పంచాయతీలో కొత్తపల్లెలో ఇటీవల నూతనంగా నిర్మించిన సీతారామ, గుడిలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలను సోమవారం ప్రారంభమవుతున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈనెల 18 నుండి 20 వరకు నిర్వహించే పూజా కార్యక్రమాలకు అందరూ ఆహ్వానితులే అని కమిటీ సభ్యులు తెలిపారు. ఈనెల 20వ తేదీ విగ్రహ లప్రతిష్ట కార్యక్రమానికి రాజంపేట ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి, రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు మేడ రఘునాథరెడ్డి హాజరుకానున్నట్లు వారు తెలిపారు. అదేవిధంగా మండలంలోని ఇరువర్గాల పార్టీ నాయకులు హాజరుకానున్నట్లు కూడా చెప్పారు. ఈ మూడు రోజులు జరిగే కార్యక్రమాలకు మండలంలోని ప్రజలు భక్తులు విరివిగా పాల్గొని ఈ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలను విజయవంతం చేయాలని వారు కోరారు.

## ఎన్ పి సి ఐ అకౌంట్ అప్డేట్ చేసుకోవాలి

**సుండుపల్లి, నవంబర్ 17, ప్రభాతవార్త:**

సుండుపల్లె గ్రామపంచాయతీ ఏరియా లోఉన్న ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం నుండి ఏదైనా మొత్తంలో సర్దుబాటు కావడానికి (యాన్ పీసీఐ బ్యాంక్ అకౌంట్) కావలసిన బ్యాంక్ అకౌంట్ కొరకు పోస్టల్ డిపార్ట్మెంట్ వారి ఆధ్వర్యంలో సుండుపల్లెలో ఉన్న పోస్ట్ ఆఫీస్ నందు19.11.2024 వ తేదీన ప్రత్యేకముగా అకౌంట్లు ఓపెన్ చేసేందుకు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు పోస్టల్ శాఖ వారు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు ప్రజలందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని వారి అకౌంట్ లను ఓపెన్ చేయించుకోవలసినదిగా తెలిపారు. అందుకుగాను ఆధార్ కార్డ్, మొబైల్ నెంబర్, రూ.200 లు డబ్బు తీసుకుని స్థానిక తపాలా కార్యాలయంలో అకౌంట్ చేసుకోవాల్సిందిగా తెలియజేశారు.

## హామీలు అమలు చేయని టిడిపి వైసిపిని విమర్శించడం హాస్యాస్పదం



**ప్రొద్దుటూరు నవంబర్ 17 ప్రభాతవార్త**

గత ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన సూపర్ 6 హామీలు అమలు చేయని కూటమి ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి గత వైసీపీ ప్రభుత్వాన్ని విమర్శించడం హాస్యాస్పదంగా ఉందని మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఎద్దేవా చేశారు. ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి పెద్ద వైసీపీ ప్రభుత్వంపై చేసిన వ్యాఖ్యలపై ఆయన ఘాటుగా స్పందించారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఆరు నెలల కాలం అయినా ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో మరోసారి మోసం చేస్తోందని విమర్శించారు. ఇచ్చిన హామీలు అమలు చేయక గత వైసిపి ప్రభుత్వం తొమ్మిది లక్షల కోట్లు అప్పు చేసిందని ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేయడం సమంజసం కాదన్నారు. గృహ నిర్మాణ పథకంలో గత వైసీపీ ప్రభుత్వంలో అవినీతి జరిగిందని విమర్శించిన వరదకు ఆయన ఘాటుగా స్పందించారు ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలో ఉందని నిజంగా అవినీతి జరిగి ఉంటే తక్షణమే విచారణ జరిపి నిజాలను నిగ్గు చేర్చాలని ఆయన వరదను కోరారు. అభివృద్ధిలో నిజాయితీగా మాట్లాడుకుంటే మంచిగా ఉంటుందని ఆయన సూచించారు ఈ సమావేశంలో వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు కౌన్సిలర్లు గుర్రం లావణ్య పాతకోట వంశీధర్ రెడ్డి మన్నె సత్యం సగర కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ ఉప్పర మురళి పాల్గొన్నారు.

## దోమల నియంత్రణ కోసం గంబూషియా చేపలు విడుదల

**పులివెందుల రూరల్, నవంబరు 17, ప్రభాతవార్త ః**

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని రోటరీపురం బ్రిడ్జి దగ్గర దోమల నియంత్రణ కోసం ఆదివారం గంబూషియా చేపలను విడుదల చేశారు. బాకరాపురం వైద్యాధికారి డాక్టర్ శాంతకుమార్, సబ్‌యూనిట్ అధికారి సిద్దయ్య ఆధ్వర్యంలో వీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి నాగరాజు, మలేరియా అధికారి మనోరమ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. వర్షాకాలంలో సహజంగానే దోమలు విజృంభిస్తాయని, దీంతో అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయన్నారు. వీటిని అరికట్టేందుకే గంబూషియా చేపలు వదిలామని, దీంతో దోమలకు అడ్డుకట్ట వేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఆశాకార్యకర్తలు మేరీ, పద్మజలు పాల్గొన్నారు.

## వాల్మీకుల పట్ల ప్రభుత్వం చిన్నచూపు తగదు



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

**మదనపల్లె, నవంబర్ 17 ప్రభాతవార్త :**

వాల్మీకుల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చూపుతున్న చిన్నచూపు తగదని రాష్ట్ర వాల్మీకి బోయసంఘం నాయకులు క్రాంతినాయుడు, జక్కుల శ్రీనివాసులు రావులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం పట్టణంలోని దేశాయ్ పంక్షన్‌హాలులో రాష్ట్ర వాల్మీకి బోయసంఘం ఆధ్వర్యంలో మోసపోయిన వాల్మీకి జాతి కోసం రాష్ట్రస్థాయి వర్క్‌షాపులు చర్చా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్‌డిఏ ప్రభుత్వానికి వాల్మీకి బోయలు నమ్మి ఓట్లు వేశారని అయితే ప్రభుత్వం పట్టించుకోకపోవడం భాదాకరమన్నారు. గిరిజన రిజర్వేషన్ల అంశంలో ఏ జాతికి లేని అశాస్త్రీయమైన ఏజెన్సీ, మైదాన ప్రాంతం అనే నిబంధన వాల్మీకి బోయల రిజర్వేషన్ల అమలులో మాత్రం ఎందుకుని వారు ప్రశ్నించారు. వాల్మీకుల రిజర్వేషన్ల అంశంలో రాజ్యాంగం అధీకరణను 14,15,16, 29, 342లను అమలు పరచాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి వాల్మీకి బోయలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. గతంలో ప్రధాని కూడా వాల్మీకులకు ఇచ్చిన హామీని తక్షణం నెరవేర్చాలన్నారు. ఇంతవరకు కేంద్ర ప్రభుత్వం వాల్మీకిబోయల రిజర్వేషన్ అంశంలో ఎటువంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. అనంతరం వాల్మీకిసంఘం రాష్ట్ర డైరెక్టర్‌గా నియామకమైన సర్పంచ్ ప్రభాకర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రకోర్ కమిటీ సభ్యులు నాగినేని గోవిందు, నాయకులు శ్రీనివాస్, మహేష్, రామ్మూర్తి, మల్లికార్జున, కె.క్రిష్ణా, ఓబులేసు, హరిప్రసాద్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌టిఆర్ విగ్రహావిష్కరణకు రూ.లక్ష విరాళం



చెక్కును అందజేస్తున్న దృశ్యం

**మదనపల్లె, నవంబర్ 17 ప్రభాతవార్త :**

పట్టణంలోని నిమ్మనపల్లె సర్కిల్ నందు నూతనంగా నిర్మిస్తున్న ఎన్‌టిఆర్ విగ్రహానికి రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్‌జె.వెంకటేష్ రూ.లక్షను ఎమ్మెల్యే షాజహాన్‌బాషాకు ఉచితంగా అందజేశారు. త్వరలోనే విగ్రహ ఏర్పాట్లు కానున్నట్లు ఆయన తెలిపారు. ఈసందర్భంగా ఆర్‌జె.వెంకటేష్ మాట్లాడుతూ విగ్రహావిష్కరణలో భాగంగా తనవంతు సాయంగా నిధులు విరాళం ఇచ్చానన్నారు. ఎమ్మెల్యేకు చెక్కును అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నాదెళ్ళ విద్యాసాగర్, నవీన్‌చౌదరి, రమేష్ తదితరులు పాల్గొన్నారు. తొలుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సోదరుడు, మాజీ ఎమ్మెల్యే రామ్మూర్తినాయుడు చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళుర్పించారు.

## ఇళ్లు మంజూరు కోసం దరఖాస్తులు

**పులివెందుల, నవంబరు 17, ప్రభాతవార్త ః**

ప్రభుత్వ ఆదేశాల మేరకు కొత్తగా ఇళ్లు మంజూరు కోసం దరఖాస్తులు చేసుకోవచ్చని డిప్యూటి ఇంజినీరు సి.రమణారెడ్డి ఆదివారం తెలిపారు. తెల్లరేషన్ కార్డు, భార్య, భర్త ఆధార్‌కార్డులు, బ్యాంకు ఖాతా పాసుపుస్తకం, ఆదాయ సర్టిఫికెట్ జిరాక్సులు తీసుకురావాలన్నారు. ఆన్‌లైన్‌లో వివరాలు అప్‌లోడ్ చేసేందుకు ఆధార్ లింక్ అయిన నంబరుకు ఓటీపీ వస్తుందన్నారు. ఆధార్‌కార్డులో ఉన్న ఫోన్ నంబరు సెల్ తీసుకురావాలని ఆయన కోరారు.

## వైకాపా, టీడీపీ కూటమి దొందూ దొందే

**పులివెందుల, నవంబరు 17, ప్రభాతవార్త ః**



రాష్ట్రంలో అధికారంలో ఉన్న టీడీపీ కూటమి, ప్రతిపక్ష వైకాపా పార్టీ దొందూ దొందేనని ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.తులసిరెడ్డి ధ్వజమెత్తారు. ఆదివారం పులివెందులలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. వైకాపా అరచేతిలో వైకుంఠం చూపిస్తే, టీడీపీ కూటమి కైలాసం చూపిస్తోందన్నారు. కూటమి ప్రభుత్వ సూపర్6 హామీలు అట్టర్ ప్లాప్ అయ్యాయన్నారు. బడ్జెట్‌లో నిరుద్యోగ భృతి ఊసే లేదన్నారు. అన్నదాత సుఖీభవ పథకానికి రూ.10717కోట్లు కావాల్సి ఉండగా, రూ.4500కోట్లు మాత్రమే కేటాయించారన్నారు. మీడియా సమావేశంలో నాయకులు శంకర్‌రెడ్డి, జయచంద్రారెడ్డి, నాగరాజు,వినోద్‌రెడ్డి, వెంకటేష్, మహేంద్ర, అమర్‌నాథ్‌రెడ్డి, రాజు, ఉత్తన్న, మాస్, రమణ, వినయ్, సాయి, రాజారెడ్డి, గణేష , తదితరులు పాల్గొన్నారు.

## త్రేతేశ్వర స్వామి గిరి ప్రదక్షిణ భక్తుల కోసం జనరేటర్ వితరణ



**రాజంపేట అర్బన్, నవంబర్ 17 ప్రభాతవార్త**

శ్రీ త్రేతేశ్వర స్వామి గిరి ప్రదక్షిణ భక్త మండలి కమిటీకి జనరేటర్, యల్ఈడి బల్బులు గుగ్గిళ్ల కుటుంబ సభ్యులు కార్తీక పౌర్ణమి సందర్భంగా అందించారు. భక్తుల సహాయ సహకారాలతో అత్యంత వైభవంగా ప్రతి నెలా పౌర్ణమి రోజున, కార్తీక సోమవారాల్లో గంగా హారతి, గిరి ప్రదక్షిణ కార్యక్రమం అత్యంత వైభవంగా జరుగుతున్న నిర్వహిస్తున్నారు. అయితే భక్తులు చీకటిలో నడుస్తున్న ఇబ్బందులు గుర్తించి కార్తీక పౌర్ణమి సందర్భంగా జనరేటర్, గిరి ప్రదక్షిణ చుట్టూ యల్ఈడి బల్బులు భక్త మండలి కమిటీకి బలిజపల్లి గుగ్గిళ్ళ చిన్నయ్య, గుగ్గిళ్ళ నాగరత్నమ్మ జ్ఞాపకార్థం వారి కుమారులు గుగ్గిళ్ళ చంద్రమోళి, గుగ్గిళ్ళ హరిప్రసాద్, గుగ్గిళ్ళ రవిశంకర్, గుగ్గిళ్ళ రెడ్డి చైతన్యలు కమిటీ సభ్యులకు అందజేశారు. దాతలకు అత్తిరాల గిరి ప్రదక్షిణ మండలి కమిటీ సభ్యులు నందకిషోర్, బాలకృష్ణ రెడ్డి, లంకాయగారి నాగయ్య, కడిమెళ్ళ రమణ రాజు, నేతి రెడ్డయ్య, పగిడి సుబ్బారాయుడు, గుగ్గిళ్ళ చంద్రశేఖర్, తోట శ్రీనులు ధన్యవాదములు తెలిపారు.

## గంగమ్మతల్లి ఆలయంలో కొటేషన్స్‌కు ఆహ్వానం

**లక్కిరెడ్డిపల్లి, నవంబర్ 17 ప్రభాతవార్త**



మండల పరిధిలోని అనంతపురం గ్రామంలో వెలసిన గంగమ్మతల్లి దేవస్థానంకు నాణ్యమైన 20 ఫ్యాన్లు, 100 వాట్స్ ఎల్.ఈ.డి. బల్బులు 10, 150 వాట్స్ ఎల్.ఈ.డి. బల్బులు 6, 200 వాట్స్ ఎల్ఈడి బల్బులు 6, 50 వాట్స్ ఎల్ఈడి బల్బులు 5, అలాగే 180 గేజ్ వైర్ కాయిల్ తీగ, బిగించే కూలీలతో కలుపుకొని కొటేషన్స్‌ని ఆహ్వానిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహన అధికారి శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆసక్తి గల వారు 5 రోజుల లోపల కొటేషన్స్‌ని సమర్పించవలసినదిగా ఆయన కోరారు.

## 7 వేలకుపైగా టీడీపీ సభ్యత్వాలు నమోదు



**లక్కిరెడ్డిపల్లి, నవంబర్ 17 ప్రభాతవార్త**

మండలం వ్యాప్తంగా అన్ని గ్రామాలలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్యక్రమాన్ని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఆయన సోదరుడు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి సూచన మేరకు లక్కిరెడ్డిపల్లె మండల యువ నాయకుడు యనమల మదన్ మోహన్ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా 2024-26 సంవత్సరాలకు గాను సభ్యత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. యనమల మదన్ మోహన్ మండలంలోని పలు గ్రామాలలో గ్రామ నాయకులు సహకారంతో ప్రతి పల్లెలో ఇంటింటికి తిరుగుతూ సభ్యత్వం వల్ల కలిగే ఉపయోగాలు వివరిస్తూ ప్రజల చేత స్వచ్ఛందంగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు చేశారు. ఇప్పటికే నియోజకవర్గ పరిధిలో లక్కిరెడ్డిపల్లి మండలంలో 7వేల పైగా సభ్యత్వాలు నమోదు చేసి మొదటి స్థానంలో ఉందన్నారు. ప్రతి ఒక్కరి చేత సభ్యత్వాలు నమోదు చేసి తెలుగుదేశం పార్టీని గ్రామస్థాయిలో పటిష్టం చేయాలని పలు గ్రామాల్లో గ్రామ నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శి షఫి నాయక్, హేమంత్, మక్బుద్, ముక్తార్ అహ్మద్, మల్లికార్జున, మూగి వెంకటరమణ, బోనాల ధన, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అందరికి ఆరోగ్యాన్ని అందించడమే మానవత ధ్యేయం

**మమత సేవ వ్యవస్థాపకులు రామచంద్రారెడ్డి**



**లక్కిరెడ్డిపల్లి, నవంబర్ 17 ప్రభాతవార్త**

గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆరోగ్యాన్ని అందించడమే మానవత ధ్యేయమని మానవత వ్యవస్థాపకులు రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక నలంద ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ మానవత సేవా కార్యక్రమాల్లో భాగంగానే నేడు ఉచిత వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ముఖ్యంగ రాయచోటికి చెందిన వెంకటేశ్వర మల్టీ స్పెషలిటీ హాస్పిటల్. కోఐంపేటలో నూతనంగా నిర్మించిన ధన్వి నారాయణ హాస్పిటల్ వారు, వారి సౌజన్యం ఎంతో సహృదయంతో రోగులకు సేవలు అందించారాని కొనియాడారు. అనంతరం కేంద్ర కమిటీ సభ్యులు ప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ మానవత సేవా కార్యక్రమాల్లో భాగంగా ఉచితంగా బాడీ ఫ్రీజర్లను. శాంతిరదాన్ని. పాఠశాలల్లో విద్యార్థులకు నైతిక విలువ లపై అవగాహనా కల్పించడం, బహుమతులను ఇచ్చి ప్రోత్సాహించడం జరుగు తొందన్నారు.ఈ వైద్య సేవ కార్యక్రమంలో డా. వెంకటేశ్వరరెడ్డి. భువనేశ్వరి. స్వాతిరెడ్డి. జానకిరామ్. హరిశ్రీ. ఎలుగోటి శ్రావణి. ప్రసాదబాబులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మానవత చెర్మెన్ బాలసుబ్రమ్మణ్య. జిల్లా కన్వీనర్ శివయ్య. ప్రెసిడెంట్ షఫీనాయక్. రవిశంకర్. రాముడు. చైతన్య రెడ్డి, గోపాల్. సాయిచరణ్, రమణారావు. తదితరులు పాల్గొన్నారు.

## పాము కాటుకు గురైన రైతు

**ముద్దనూరు. నవంబర్ 17. ప్రభాతవార్త:**



ముద్దనూరు మండలంలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన 55 సంవత్సరాల నంద్యాల చిన్న ప్రతాపరెడ్డి ఆదివారం నాడు తమ సొంత పొలంలో అనపకాయలు కోస్తుండగా ప్రమాదవశాత్తు పాము కాటు వేయడం జరిగినది కుటుంబ సభ్యులు తెలిపారు. వెంటనే108కు సమాచారం ఇవ్వగా ఘటనా స్థలానికి చేరుకొని ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స అందిస్తున్నట్లు 108 సిబ్బంది శ్రీనివాసులు, చంద్ర ఓబులేసు తెలిపారు.

## ఏపీ ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్క్స్ యూనియన్ ఏఐటీయూసీ ప్రాంతీయ నూతన కార్యవర్గం ఎన్నిక

**ఎర్రగుంట్ల నవంబర్ 17 ప్రభాతవార్త**

వైఎస్ఆర్ జిల్లా ఆర్టీపీపీ ఏపీ ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ప్రాంతీయ అధ్యక్షులుగా ఎస్ నూన్‌బాషా ప్రాంతీయ కార్యదర్శిగా పి ఓబులేసు ఎన్నికయ్యారు. ఆదివారం ప్రాంతీయ ఆఫీస్ మీటింగ్ డిటి16 ప్రాంతీయ కార్యాలయంలో మీటింగ్ జరిగింది. ఈ సమావేశానికి ఎన్ రాము అధ్యక్షత వహించారు. ఏఐటీయూసీ యూనియన్ సిద్ధాంతాలు నచ్చి పర్మినెంట్ ఉద్యోగులు పలువురు ఉద్యోగులు రావడం జరిగింది, వారికి ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పొన్నా శివయ్య కండువా వేసి సాదరంగా ఆహ్వానించడం జరిగింది. జెన్కో వర్కింగ్ ప్రెసిడెంట్ హెచ్ నరసింహ ప్రాంతీయ కోశాధికారిగా వి వంశీ, ప్రాంతీయ వైస్ ప్రెసిడెంట్ జమాల్ బాషాను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఓబులేసు మాటాడుతూ ఆర్టీపీపీలో ఏఐటీయూసీ బలోపేతం కోసం నా కృషి చేస్తా నాని, కార్మికుల సమస్యలు మేనేజ్మెంట్ దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో సాంబశివారెడ్డి కాంటాక్ట్ వర్క్స్ నాయకులు, శివన్న, దస్తగిరి, శివరాం, బదుళ్ళారెడ్డి పాల్గొన్నారు.

# సకల శక్తులు కలిగిన సప్త శైవ క్షేత్రాలు చెయ్యేరు నది ఒడ్డునే

**రాజంపేట,నవంబర్ 17,ప్రభాత వార్త :** కార్తీకానికి ప్రతిరూపం శైవక్షేత్రాల శ్వరూరం కార్తీక మాసంలో కార్తీక సోమవారాలంటే శివునికి అత్యంత ప్రీతి ప్రాయమని భక్తులు విరివిగా శైవక్షేత్రానికి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. బహుదా నది అయిన చెయ్యేరు నది ఒడ్డున సకల శక్తులు కల్గిన సప్త శైవ క్షేత్రాలను 11వ శతాబ్దంలో జనమేజయమేలు అనే మహారాజు ప్రతిష్టించినట్లు ప్రతీక. ఈ నది ఒడ్డునున్న ఏడు శివాలయాలు, పాలేశ్వరం, భీమేశ్వరం, కన్నేశ్వరం, గుండ్లేశ్వరం, త్రేతేశ్వరం, నాగేశ్వరం, సోమేశ్వరం శివాలయాల్లో ఆయన శివలింగాలను ప్రతిష్టించారు. రాష్ట్రంలోనే అతి పెద్ద శివలింగం కూడా నాగేశ్వరం శివాలయంలోనే ప్రతిష్టించారని చెప్పుకుంటుంటారు. ఈ ఏడు శివాలయాల్లో పాలేశ్వరం శివాలయం అన్నమయ్య డ్యాం తెగిన సమయంలో కొట్టుకుపోయింది. వీటిలో హత్యరాల లోని త్రేతేశ్వరాలయం, జట్టివారిపల్లె లోని నాగేశ్వరా ఆలయం గుండ్లూరు వద్ద ఉన్న గుండ్లేశ్వర ఆలయాలు మాత్రం ప్రతి సోమ, శుక్రవారాలే కాకుండా నిత్యపూజలందుకుంటున్నాయి. మిగిలిన మూడు శివాలయాలు పూజలకే కాదు దూప, దీపాలకు కూడా నోచుకోని పరిస్థితి. బహుదా నది ఒడ్డున ఉన్న ఏడు శైవ క్షేత్రాలు ప్రత్యేక శక్తులున్నట్లు కూడా చెబుతుంటారు. హత్యరాలలో హత్య చేసి చేతికి తగులుకున్న శిరస్సు అక్కడ మునిగితే ఊడిపోయిందని, హత్యకు విముక్తి కలిగిందని చెబుతుంటారు. అలాగే నాగేశ్వరాలయం వద్ద వెళ్లేందుకు తండ్రి, కొడుకులు చెయ్యేరు నది దాటేందుకు వెళుతుండగా ప్రక్కనే నది ఒడ్డున ఉన్న మామిడి తోటలో దొంగతనంగా మామిడి తోటలో కాయలు కోశారనే నెపంతో తండ్రి, కొడుకు చెయ్యిని నరికేస్తే నదిలో దిగి నాగేశ్వరం గుడికి వెళ్లేలోపే నరికేసిన చెయ్యి మళ్లీ తగులుకుందని కూడా చెబుతుంటారు. ఇదే కాకుండా నది ఒడ్డున ఉండే సప్త శైవ క్షేత్రాలను ఎవరైనా ఒకరోజు ఉదయం నుంచి సాయంత్రం లోపు దర్శించుకుంటే అనుకున్న కోరికలు తీరి శక్తివంతులు అవుతారని కూడా గట్టి నమ్మకం. అప్పట్లో ఈ శైవ క్షేత్రాలను రక్షించాలనే ఉద్దేశ్యంతో నిష్ట కలిగిన ఓ మొండి భక్తుడు ఆకాశంలో ఎగిరే గుర్రం కాళ్లు పట్టుకొని వెళ్లి సప్త శైవ క్షేత్రాలను కూడా దర్శించుకున్నట్లు అక్కడ శాసనాలు చెబుతున్నాయి. అయితే ఈ శివాలయాలకు ఉన్న దేవుణి మాన్యాలు అత్యంత విలువ కలిగినవి ఉన్నాయి. అయితే అవి ఆక్రమణదారుల చేతుల్లో అన్యాక్రాంతం అయ్యాయి. ఈ దేవాలయాలకు మాన్యాలున్నా దూప, దీపాలకు నోచుకోని పరిస్థితి. వీటిని



కాపాడాల్సిన దేవాదయ శాఖాధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. దీంతో కోట్ల విలువ చేసే దేవుని మాన్యాలు అన్యాక్రాం తానికి గురై దూప,దీపాలకు కూడా నోచుకోకుండా ఏన్నో శివాలయాలు శిధిలావస్థకు చేరుకున్నాయి. అన్నీ ఉన్న ఆలయాలకు గ్రామాల్లో ప్రజలు చందాలు వేసుకొని కార్తీక మాసాల్లో పూజలు జరుకునే పరిస్థితి. 3వ కార్తీక సోమవారం జట్టివారిపల్లె వద్ద చెయ్యేరు నది ఒడ్డున ఉన్న నాగేశ్వర ఆలయానానికి అత్యంత ఘనంగా గ్రామ పెద్దలు ఆలయ కమిటీ సభ్యులు, పూజలు,సాంస్కృతిక కార్యక్రమాలు, బారీ ఎత్తున అన్నదానాలు ప్రతిఏటా చేపట్టడం ఆనవాయితీగా మారింది.

# భక్తి శ్రద్ధలతో అయ్యప్ప స్వామి అంబలం పూజ





**సుండుపల్లి, నవంబర్ 17, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని విరూపాక్ష శివాలయ ఆవరణంలో అయ్యప్ప స్వామి అంబులం పూజ మాలధారణ భక్తులు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం రాత్రి శివాలయంలో సుండుపల్లి వినాయక నగర్ కు చెందిన మేస్త్రి వెంకటరమణ వారి కుటుంబ సభ్యులు పూజను ఏర్పాటు చేశారు. పూజలో భాగంగా ప్రత్యేకంగా అరటి బేరదులతో ఏర్పాటు చేసిన మందిరాలలో వినాయక, అయ్యప్ప, సుబ్రమణ్యం స్వామివిగ్రహాలు ఏర్పాటు చేసి వివిధ రకాల పూలతో అలంకరించిన అంబులం ముందు అయ్యప్ప మాలధారణ గురుస్వామీ నాగరాజ స్వామి కలశ పూజలు, చేశారు అయ్యప్ప స్వామి పంచలోహ విగ్రహానికి అభిషేక పూజలు నిర్వహించారు. అభిషేక పూజల అనంతరం మాలధారణ భక్తులు పాటలు,భక్తి గేయాలు పడుతూ అయ్యప్ప శరణు ఘోష వినిపించారు. అనంతరం వచ్చిన భక్తులకు భిక్ష ఏర్పాటు చేశారు.

## హమ్మయ్యా....మా రోడ్డు సమస్య తీరిందోచ్

**బద్వేలు అర్బన్ , నవంబర్17 (ప్రభాతవార్త):** బద్వేలు పట్టణంలోని పోరుమామిళ్ల రోడ్డులోని మహాలక్షుమ్మ ఆలయం పక్కనే ఉన్న వీధిలోకి వెళ్లే వద్ద రోడ్డు సక్రమంగా లేకపోవడంతో పలువురు వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటుండేవారు. పైగా ఇది టర్నింగ్ తిరిగే చోటువడంతో పలువురు మహిళలలో



స్కూటిలలో వస్తూ కింద పడిన సందర్భాలు అనేకం ఉన్నాయి. స్థానిక వ్యాపారులు మరియు ప్రజలు రోడ్డు అంతా బాగానే వేసిన మెయిన్ రోడ్డు వద్దకు వచ్చే సరికి సరిగా లేదని తమ అభిప్రాయం వెళ్లబుచ్చేవారు. అలాగే పూలబావి వీది నుంచి వచ్చే సోడాబండి, మిక్చర్ బండి వ్యాపారులు తీరా అక్కడికి వచ్చే సరికి ఎవరో ఒకరి సాయం తీసుకుని తమ బండ్లను దింపుకోవాల్సి వచ్చేది. ఇది ప్రతి రోజూ జరిగే దినచర్య. రోడ్డును ఈ కాస్త బాగు చేయించకపోతే ఇబ్బందులు తప్పవని అక్కడి వ్యాపారులు పేర్కొంటుండగా దీనిని గమనించిన ప్రముఖ న్యాయవాది పీవీఎన్ ప్రసాద్ సోదరుడు పత్తి శ్రీనివాసులు తానే ఖర్చంతా భరించి అక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేయడంతో వాహనదారులు, ఆటోలవారు మనస్ఫూర్తిగా సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇంత మంచి కార్యక్రమాన్ని తన స్వంత ఖర్చులతో భరించిన శ్రీనివాసులును అభినందించారు. ఈ ఆలయం పక్కనే పాతపోస్టాఫీసు వీధిలో ఉండే ఎంతో ప్రాచీన ఆలయంలోని ఆంజనేయ స్వామిని దర్శించుకునేందుకు వస్తుంటారు. వారు కూడా సంతోషం వ్యక్తం చేస్తూ ఆయన సేవను కొనియాడుతున్నారు. అలాగే ఇదే మెయిన్‌రోడ్డులోని గాంధీబొమ్మ వద్ద సైతం ఇలాగే టర్నింగ్ ఉంటూ రోడ్డు ఎత్తుగా ఉండడంతో వృద్దులు, మహిళలు కిందపడిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. ఇక్కడ కూడా రోడ్డు సమాంతరం పాటించాలని వాహనదారులు మరియు పాదచారులు కోరుతున్నారు.

## అమ్మవారి సన్నిధిలో ఆర్యవైశ్య కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్‌కు ఘన సన్మానం

**బద్వేల్ అర్బన్ నవంబర్ 17 ప్రభాతవార్త :** బద్వేల్ పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి శాలలో ఆర్యవైశ్య యువజన సంఘం కమిటీ సభ్యులు వారి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన బద్వేల్ పట్టణ వాసి పరిటాల వెంకటసుబ్బయ్యకు ఘన సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది,



ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షుడు కే.వీ సుబ్బారావు విచ్చేసి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి అమ్మవారిని దర్శించుకుని అనంతరం ఆర్యవైశ్య కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పరిటాల పరిటాల వెంకటసుబ్బయ్యను ఆర్యవైశ్య వర్తక సంఘ అధ్యక్షుడు మరియుఆర్యవైశ్య యువజన సంఘం కమిటీ సభ్యులు వారి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, యువ నాయకుడు రితీష్ రెడ్డి సహకారంతోఆర్యవైశ్య కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పదవి పరిటాల వెంకటసుబ్బయ్య ను ఎంపిక చేసి సహకరించిన మాజీ ఎమ్మెల్యే విజయమ్మకు,రితీష్ కుమార్ రెడ్డికి ఆర్యవైశ్య సంఘం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు, వెనకబడిన నిరుపేద ఆర్యవైశ్యులు అనేకమంది ఉన్నారని రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ ద్వారా నిరుపేద ఆర్యవైశ్యులకు స్వయం ఉపాధి కొరకు ప్రత్యేక నిధుల సమీకరణకు అభివృద్ధికి పాటుపడుతానని ఈ ప్రాంతంలో ఆర్యవైశ్యుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని ఇక్కడ నెలకొన్న సమస్యలను ఆర్యవైశ్య స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్ పరిటాల వెంకటసుబ్బయ్య తెలియజేశారు, ఆర్యవైశ్య కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పరిటాల వెంకటసుబ్బయ్య వారి చేతులమీదుగా వాసవి దీక్ష మాల ధారణ ఫ్లెక్సీని ఆవిష్కరించారు, ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య యువజన సంఘం కమిటీ సభ్యులు, గుబ్బ వెంకటసుబ్బయ్య, వినోద్, సుదర్శన్, భూపాలం రాఘవేంద్ర ,పవన్, సుబ్రహ్మణ్యం ,మురళి, ఫైడిమర్రి సురేష్ బాబు, గ్రంధి నాగార్జున, తోపాటు పలువురు ఆర్యవైశ్య యువజన సంఘం కమిటీ సభ్యులు పాల్గొని స్టేట్ డైరెక్టర్ వెంకటసుబ్బయ్య,కు శాలువా కప్పి అభినందనలు తెలిపారు

**సేవలకు గుర్తింపు :** టిడిపి ప్రభుత్వంలో పరిటాల వెంకటసుబ్బయ్య చేసిన సేవలకు గుర్తింపు రావడం సంతోష్కరమని ఆర్యవైశ్య వర్తక సంఘం జాయింట్ సెక్రెటరీ వైభవ్ ప్రసాద్ కమిటీ మెంబర్లు దుద్యాల సత్యనారాయణ కొంజేటి చంద్రశేఖర్ తో పాటు పలువురు అన్నారు, శనివారం సాయంత్రం ఆర్యవైశ్య స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్ పరిటాల వెంకటసుబ్బయ్యకు ఆహ్వానం పలికి శాలువ పూలమాలతో సత్కరిస్తూ వారిని అభినందించారు, ఆర్యవైశ్య కార్పొరేషన్ రుణాలు అర్హులైన వైశ్యులకు వచ్చేలా కృషి చేయాలని వారు తెలిపారు



## నాయీబ్రాహ్మణ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ వేణుగోపాల్ కు ఘన సన్మానం



**బద్వేలు, నవంబర్ 17 (ప్రభాతవార్త )** నాయీబ్రాహ్మణ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ గా బద్వేల్ కు చెందిన వేణుగోపాల్‌కు నియమితులు కావడంతో ఆదివారం ఆయనను ప్రజాసంఘాలవారు ఘనంగా సత్కరించారు. జాతీయ బి.సి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి గురుమూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వేణుగోపాల్ ను దుశ్శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గురుమూర్తి మాట్లాడుతూ క్రమశిక్షణ,నైతిక విలువలు, అంకితభావం, నిజాయితీ, పట్టుదల, వినయ విధేయతలు కలిగి వెనుకబడిన వర్గాలకు మరియు తాను పుట్టిన నాయీబ్రాహ్మణ కులం వారికి ఆయన చేసిన సేవలను గుర్తించి ప్రభుత్వం టిడిపి ప్రభుత్వం ఈ పదవికి ఎంపిక చేయడం అభినందనీయమన్నారు. అనంతరం సన్మాన గ్రహీత కొలవలి వేణుగోపాల్ మాట్లాడుతూ బద్వేలు మాజీ యం.యల్.ఎ విజయమ్మ, యువ నాయకులు బద్వేలు నియోజకవర్గ టి.డి.పి ఇన్చార్జి కె.రితీష్ రెడ్డి, కడప జిల్లా టి.డి.పి ఇన్చార్జి శ్రీనివాసులు రెడ్డి లకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియ జేశారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి బి.సిల ఆరాధ్యులు నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కల్యాణ్, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేశారు. అనేక సంవత్సరాలు జాతీయ పార్టీలలో అంకితభావంతో పనిచేసినా ఏ పార్టీ కూడా నా సేవలకు తగిన ప్రాధాన్యత యివ్వ లేదని 20 సంవత్సరాలు తెలుగుదేశం పార్టీలో నిజాయితీగా, అంకితభావంతో, వెనుకబడిన కులాల వారి చైతన్యం,సంక్షేమం కొరకు పనిచేయడం,టి.డి.పి పార్టీకి విధేయునిగా వుండటం వలన నా సేవలను గుర్తించి నా జాతికి సేవ చేయడానికి ఇచ్చిన డైరెక్టర్ పదవి ద్వారా రాష్ట్రం లోని నాయీబ్రాహ్మణ ప్రజల సంక్షేమం కొరకు అహర్నిశలు కృషిచేసి పార్టీకి మంచి పేరు తీసుకొస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బద్వేలు పట్టణ అభివృద్ధి కమిటి అధ్యక్షులు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు నానబాల వెంకటేశ్వర్లు, జా తీయ బి.సి సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ యు.రమణ యాదవ్, రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు పి.శ్రీనివాసుల్ రెడ్డి,ఆవాజ్ కమిటీ పట్టణ కార్యదర్శి షేక్ అన్వర్ బాష, బి.సి ఉద్యోగ సంఘం నాయకులు గోపవరం శ్రీనివాసులు, నాయీబ్రాహ్మణ సంఘం నాయకులు బద్వేలు బాబు, సమాచార హక్కు చట్టం పట్టణ కన్వీనర్ జి.నాగార్జున, పూలే ఆశయ సాధన కమిటీ నాయకులు బొజ్జా బాలగురన్న, బి.సి బాలయ్య, బద్వేలు మధు పాల్గొని అభినందనలు తెలిపారు.

## రామ్మూర్తి నాయుడుకు టిడిపి నేతలు నివాళి

**రాజంపేట అర్బన్, నవంబర్ 17, ప్రభాతవార్త:** స్థానిక తెలుగుదేశం పార్టీ రాజంపేట కార్యాలయంలో జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోదరుడు అయిన రామమూర్తి నాయుడుకు ఆదివారం నియోజకవర్గ టీడీపీ నేత సుగవాసి బాలసుబ్రమణ్యం ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు ఘనంగా నివాళి అర్పించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ రామ్మూర్తి నాయుడు శాసనసభ్యుడు అయినప్పుడు తాను పార్టీ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి అని, ఆయనతో తనకెంతో అనుబంధం ఉన్నదని అన్నారు. కాణిపాకం దేవాలయం రామ్మూర్తి నాయుడు హయాంలోనే బాగా అభివృద్ధి చెందిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ లీగల్ సెల్ అధ్యక్షుడు లక్ష్మి నారాయణ, గీతాంజలి విద్యాసంస్థల అధినేత వెంకటరమణ, వెంకటేశ్వర్లు నాయుడు, డాక్టర్ నవీన్‌కుమార్, శామీర్ బాష, నాగేశ్వర్ రావు, సంజీవరావు, పొందూరు కొండయ్య నాయుడు పాల్గొన్నారు.



## అయ్యప్పస్వామి భక్తులకు హెల్పింగ్‌మైండ్స్‌చే అన్నదానం

**మదనపల్లె, నవంబర్ 17 ప్రభాతవార్త :** పట్టణంలోని అయ్యప్పస్వామి భక్తులకు హెల్పింగ్‌మైండ్స్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం జ్ఞానోదయస్కూల్ నందు అయ్యప్పస్వామి భక్తులకు భిక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత అయ్యపస్వామి పూజలు చేసి హారతి ఇచ్చి అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా హెల్పింగ్‌మైండ్ వ్యవస్థాపకులు అబూబక్కర్ సిద్దిక్ మాట్లాడుతూ గత పదేళ్ళుగా సోదరభావంతో మతసామరస్యాన్ని పంపొందిస్తూ అయ్యప్పస్వామి భక్తులకు భిక్ష కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. తమ సంస్థ సభ్యులు సహకారంతో ప్రతి ఏటా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్‌మైండ్ సభ్యులు కిరణ్, హబీబ్, ముఖద్దర్, మొపి, హనీఫ్, షమీర్, పవన్, సాయిదీపిక్, రాహుల్, బాబాజాన్ తదితరులు పాల్గొన్నారు.



అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

## అలరించిన నృత్య ప్రదర్శనలు



**పులివెందుల రూరల్, నవంబరు 17, ప్రభాతవార్త ః** పులివెందులలోని శిల్పారామంలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఎంతగానో అలరించారు. డి.మల్లారెడ్డి, కె.మోహన్‌రెడ్డిల సౌజన్యంతో మదనపల్లెకు చెందిన సూర్య డ్యాన్స్ అకాడమీ చిన్నారులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అదివో అల్లదివో శ్రీహరివాసము పాటతో మొదలై జానపద, సినీ గీతాలకు పిల్లలు చేసిన నృత్యాలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో శిల్పారామం పరిపాలనాధికారి సుధాకర్, నృత్య శిక్షకుడు సూర్య, తదితరులు పాల్గొన్నారు.

## ఎయిమ్స్‌లో కడప విద్యార్థి ప్రతిభ

**కడప, నవంబరు 17, ప్రభాతవార్త ః** ఆలిండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, న్యూఢిల్లీ వారు నిర్వహించిన జాతీయ స్థాయి పోస్టు గ్రాడ్యుయేషన్ అర్హత పరీక్షలో కడపకు చెందిన కె.మోహిత్ అత్యుత్తమ ప్రతిభ కనపరిచి ఆలిండియా స్థాయిలో 102వ ర్యాంకు సాధించారు. ఈయన తండ్రి కె.రాజేంద్రప్రసాద్ డైట్ ప్రిన్సిపల్‌గా పనిచేస్తున్నారు. తల్లి ఎల్.వరలక్ష్మి హిందీ ఉపాధ్యాయురాలిగా పని చేస్తోంది. మోహిత్‌రెడ్డి జాతీయస్థాయిలో 102వ ర్యాంకు సాధించడం పట్ల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.



## నిరంతర సాధనకు ఉపకరించే వ్రతం చామర్మాస్య వ్రతం

**బ్రహ్మం గారి మఠం నవంబర్ 17, ప్రభాతవార్త ః** నిరంతర సాధనకు ఉపకరించే వ్రతం చాతుర్మాస్య వ్రతంఅని ఈ వ్రతం ధర్మంలో ప్రవర్తించే వ్రతం శ్రద్ధతో నియమంగా దీక్షతో చేసే కర్మానుష్ఠానమే వ్రతం అని నాలుగు మాసాల సమాహారం చాతుర్మాస్యం అని అన్నారు చాపాడు వెంకట సుబ్బారెడ్డి తితిదే ప్రోగ్రాం అసిస్టెంట్ జీపిబాబు పర్యవేక్షణలో తితిదే మనగుడి కార్తికమాస వారోత్సవాల లో భాగంగా మలగింపు రోజు చాతుర్మాస వ్రతం ప్రభావ నిరూపణ అంశంపై ఆయన ప్రసంగించారు.ముగింపు కార్యక్రమంలో ఈశ్వరీదేవి మఠం పీఠాధిపతి శ్రీ వీర శివకుమార స్వామి పాల్గొని భక్తులకు ఆశీస్సులు అందించారు ఇలాంటి ధార్మిక కార్యక్రమాల ద్వారా ప్రజలు, భక్తులు చైతన్య వంతులై ధర్మచింతనత భక్తి భావనతా తమ జీవితం ధన్యం చేసుకోవాలని ఆశీస్సులందించారు. ఈ కార్యక్రమంలో చెన్నారెడ్డి,రామిరెడ్డి, పెంచల్ రెడ్డి, నాగిరెడ్డి, ఉమాపతి, భాస్కరరెడ్డి, సురేష్, శేషయ్య, నారాయణ స్వామి భక్తులు పాల్గొన్నారు.

## మర్రిమాకులపల్లిలో బొట్లు పంపిణీ కార్యక్రమం



**తంబళ్లపల్లె, నవంబరు 17, ప్రభాతవార్త:** తంబళ్లపల్లె మండలం మర్రిమాకులపల్లె వీరభద్రస్వామి ఆలయంలో మొరుసుకాపురెండ్లు (తూగు) మహిళలకు కొద్దేవర బొట్లు పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఆదివారం ఆలయంలో దేవరపెద్ద తమ కులదైవం వీరభద్ర స్వామికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, దూపదీప నైవేద్యాలు సమర్పించి అనంతరం కొర్ర ఎన్ను, వరి ఎన్ను, పసుపు, బెల్లం నూరి 70 తూగు దయాదుల మహిళలకు బొట్టుగా అందించారు. మొరుసుకాపురెడ్లు పవిత్రంగా కార్తీక మాసంలో ఏడాదికి రెండు సార్లు ఈ బొట్లు పంపిణీ కార్యక్రమం జరుపుకుంటారు. ఈ కార్యక్రమానికి తూగు దాయాదుల మహిళలు సుదూర ప్రాంతాల నుంచి కాక కొందరు ఇతర రాష్ట్రాలనుంచి తరలి వచ్చి బొట్లు స్వీకరించడం ఆనవాయితీ. ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున తూగు దాయాదులు తరలి రావడంతో మర్రిమాకులపల్లి వవీరభద్రస్వామి ఆలయం కిట కిటలాడింది.

## గ్రీవెన్స్‌డే కార్యక్రమానికి ఆధార్ తప్పనిసరి

**కడప క్రైం, నవంబరు 17, ప్రభాతవార్త:** ప్రతి సోమవారం ఎస్పీ కార్యాలయంలో జరిగే పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసల్ సిస్టం నందు ఫిర్యాదులతో పాటు తప్పనిసరిగా వ్యక్తిగత ఆధార్‌కార్డు తీసుకరావాలని జిల్లా పోలీసు కార్యాలయ అధికారులు తెలిపారు. ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

## పుస్తకాల పంపిణీ

**ప్రొద్దుటూరు అర్బన్, నవంబర్ 17 ప్రభాతవార్త :** పుష్ప2 ట్రైలర్ విడుదల సందర్భంగా ప్రొద్దుటూరు ఆల్ ఇండియా అల్లు అర్జున్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థి ఫౌండేషన్ నందు ఆదివారం కేక్ కటింగ్ చేయడం జరిగినది. అలాగే విద్యార్థులకు అల్పాహారం పుస్తకాలు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో అల్లు అర్జున్ ఫ్యాన్స్ ప్రెసిడెంట నవీన్ కుమార్, చిన్న, ఇనైతుల్లా, జాకీర్, రవి, అజిత్, వెంకట్, అస్సలాం, అల్లు అర్జున్ అభిమానులు పాల్గొన్నారు.



## కిటకిటలాడిన గంగమ్మ ఆలయం

**లక్కిరెడ్డిపల్లి : నవంబర్ 17 ప్రభాత వార్త** గంగమ్మ దేవత వర్షాలు కురిపించి రైతులు, ప్రజలు సుభిక్షంగా ఉండేలా కరుణించి కాపాడు తల్లి అంటూ ఆదివారం గంగమ్మ దేవత కి వేలాది మంది భక్తులు బోనాలు సమర్పించి, తలనీలాలు అర్పించారు.కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారంగా విరాజిల్లుతున్న శ్రీ శ్రీ అనంతపురం గంగమ్మ దేవత ఆలయంకి భక్తులు తరలి రావడంతో క్యులైన్‌లలో అమ్మ వారి దర్శనం కొరకు భక్తులు వేచి ఉన్నారు. భక్తులకు తాగునీరు ఇబ్బందులు తప్ప లేదు. ఆలయ ప్రాంగణం భక్తులతో రద్దీగా మారి చిన్న పాటి జాతరను తలపించింది. ఆలయ ప్రత్యేక అధికారి శ్రీనివాసులు భక్తులకు సౌకర్యాలు కల్పించారు. చుట్టూ ప్రక్క ప్రాంతాల వారు కాకుండా, యితర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకోవడానికి వేలాది సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. ఆలయ పూజారులు చెల్లు వంశీయులు భక్తులకు అమ్మవారి దర్శనాన్ని కల్పించి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## కవులను సన్మానించిన గ్రంథాలయ అధికారులు



**కడప కార్పొరేషన్, నవంబర్ 17 ప్రభాతవార్త:** ప్రతి సంవత్సరం గ్రంథాలయాల వారోత్సవాల్లో కవి సమ్మేళనం ఏర్పాటు చేస్తూ, కవులను ప్రోత్సహిస్తున్న గ్రంథాలయ సంస్థ అధికారులను జిల్లా యస్.సి సంక్షేమ అధికారి డా.వల్లూరు బ్రాహ్మయ్య, లయన్ కె. చిన్నపరెడ్డి, అతిధి మోరం వేణుగోపాల్ రెడ్డి అభినందించారు. 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవల నాల్గవ రోజున కవి సమ్మేళనం నిర్వహించారు. కవులు తమ కవితలను వినిపించిన అనంతరం వారిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి యస్.అమీరుద్దీన్, డిప్యూటీ లైబ్రేరియన్ ఎలిశెట్టి పవన్, అసిస్టెంట్ లైబ్రేరియన్ నాదెండ్ల బాబి, లైబ్రేరియన్స్, నవాబ్ జాన్, సుబ్రమణ్యం, సురేష్, జేమ్స్, శ్రీనివాసా చార్, మనోహర్, సుబమ్మ, రామ్ ప్రతాప్, రమణ, శేకర్ రెడ్డి, పాఠకులు పాల్గొన్నారు.

## నల్లబోతుల నాగరాజుకు ఘన సన్మానం



**ప్రొద్దుటూరు నవంబర్ 17 ప్రభాతవార్త** రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు వాల్మీకి బోయ అభివృద్ధి సంస్థ రాష్ట్ర డైరెక్టర్‌గా రాష్ట్ర ప్రభుత్వం నియమించిన నేపథ్యంలో ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి సమక్షంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా స్థానిక టిడిపి కార్యాలయం నందు ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఎమ్మెల్యే వరద మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పలు నామినేటెడ్ పదవులు రాష్ట్రవ్యాప్తంగా ప్రకటించడం జరిగిందని, అందులో భాగంగా వాల్మీకి, బోయ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నల్లబోతుల నాగరాజును ముఖ్యమంత్రిని నారా చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ ఎంపిక చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం సీనియర్ టిడిపి నాయకులు ఈవి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, అధినాయకత్వం నాగరాజును గుర్తించి పదవి కట్టబెట్టారని అందుకు అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. నల్లబోతుల నాగరాజు మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి పదవి కట్టబెట్టిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, మంత్రి లోకేష్ లకు ఎల్లవేళలా కృతజ్ఞుడనై ఉంటానని, తాను పార్టీ కోసం కష్టపడిన తీరును గుర్తు చేస్తూ, పదవిని బాధ్యతగా స్వీకరిస్తానని అన్నారు. నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రభుత్వ ప్రతిష్టను పెంచేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా అన్నారు.

## సాంప్రదాయ నృత్యాలతో అలరించిన చిన్నారులు

**కడప కార్పొరేషన్ నవంబర్ 17 ప్రభాతవార్త:** సంధ్యా వేళలో ఆదివారం కడప శిల్పారామంలో మిస్స మూవీ పద్మాకర్ ఆధ్వర్యంలో నృత్యాచారిని విజయశాంతి పర్యవేక్షణలో కడప ముద్ర డాన్స్ అకాడమీ చిన్నారులు తమ నృత్య ప్రదర్శనలతో వీక్షకులను అందింపజేశారు. జానపద, శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు, సినీ గీతాలకు స్టెప్పులతో వీక్షకులను ఆనందింపజేశారు. శిల్పారామం పరిపాలన అధికారి పి.శివ ప్రసాద్ రెడ్డి ఈ కార్యక్రమాలను పర్యవేక్షించారు.



## ఊటిలో సత్తా చాటిన మదనపల్లె యూత్ కరాటే విద్యార్థులు

**మదనపల్లె, నవంబర్ 17 ప్రభాతవార్త :** తమిళనాడు రాష్ట్రం ఊటిలోని అన్నా స్పోర్ట్స్ ఇండో స్టేడియంలో జరిగిన రైజింగ్ గోజ్ కరాటే స్కూల్ ఆధ్వర్యంలో రెండవ అంతర్జాతీయ స్థాయి ఓపెన్ కరాటే చాంపియన్ షిప్ పోటీల్లో మదనపల్లె యూత్ కరాటే అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ విద్యార్థులు సత్తా చాటారు. రెండు రోజుల క్రితం జరిగిన ఈ పోటీల్లో ప్రథమ స్థానంలో నలుగురు, ద్వితీయ స్థానంలో ఒకరు, తృతీయ స్థానంలో ముగ్గురు పతకాలతో రాణించినట్లు కరాటే క్లబ్ వ్యవస్థాపకులు డాక్టర్ ఏఆర్.సురేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాంపియన్‌షిప్‌లో 13సంవత్సరాల కటా విభాగంలో ఎస్.కాలేషామస్తాన్ ప్రథమస్థానం సాదించగా, 18సంవత్సరాల కటా విభాగంలో ఎస్.బహుబూబ్‌రెహామాన్ ప్రథమ స్థానం సాధించారన్నారు. అదే విధంగా ఆరు సంవత్సరాలు, 13సంవత్సరాలు, 12సంవత్సరాలు, 10సంవత్సరాలు, 16సంవత్సరాల విభాగంలో పలువురు విద్యార్థులు పతకాలు సాధించారన్నారు. పతకాలు సాధించిన విద్యార్థులకు ఓటినోవాగోజురియో కరాటే టు ఫెడరేషన్ వ్యవస్థాపకులు మహాగురు సాకేసార్, అనంతన్ చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసపత్రాలు, బ్లాక్‌బెల్టులు, సర్టిఫికెట్లు అందజేయడం జరిగిందన్నారు. ప్రతిభ కనపరచిన విద్యార్థులను పలువరు అభినందించారు.



పతకాలు సాధించిన విద్యార్థులు